batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

10 సెప్టెంబర్ 2026
గురువారం

## కాలేజ్ అఫిలియేషన్ కోసం లంచం

### ఏసీబీకి చిక్కిన డీఐఈఓ

రూ.20,000 లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా సంగారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి (డీఐఈఓ) రామవత్ గోవింద్ రామ్‌ను ఏసీబీ అధికారులురెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

- వెబ్ డెస్క్, బతుకమ్మ

2 లో






Press Note

A meeting was convened today i.e. on 09.09.2026, under the Chairmanship of the Chief Secretary with the members of the Joint Action Committee and other Associations on the notice given by them on 20.08.2026.

The following are the resolutions:

1. A letter has been addressed by the Chief Secretary to the Chairman, Pay Revision Commission for expeditious completion and submission of the report.
2. A committee will be constituted with experts of the Pay Revision Commission, Officers and members of the associations to study the various issues related to CPS.
3. In view of the ongoing Council & Assembly session, another meeting will be conducted on 18.09.2026 with the JAC and members of other Associations to discuss the pending DAs and other bills.

BENHUR MAHESH DUTT EKKA
SPL.CHIEF SECRETARY TO GOVERNMENT (SER.)

# ఉద్యోగ జేఏసీ చలో హైదరాబాద్ వాయిదా

హైదరాబాద్, బతుకమ్మ : ఈ నెల 10న తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ ఇచ్చిన చలో హైదరాబాద్ వాయిదా పడింది. బుధవారం జాయింట్ యాక్షన్ కమిటీ ఇతర సంఘాలు ఇచ్చిన నోటీసు నేపథ్యంలో ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి మహేష్ ఆధ్వర్యంలో జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.

- జేఏసీ నాయకులతో స్పెషల్ చీఫ్ సెక్రటరి సమావేశం
- ఈ నెల 18న జేఏసీ నాయకులతో సమావేశానికి అంగీకారం
- నిరసన కార్యక్రమాన్ని వాయిదా వేసిన జేఏసీ
- జేఏసీ తీరుపై ఉద్యోగుల మండిపాటు

2 లో

ఈ సమావేశంలో పే రివిజన్ కమిషన్ చైర్మన్‌కు నివేదికను త్వరితగతిన పూర్తి చేసి ప్రభుత్వానికి సమర్పించవలసిందిగా ప్రధాన కార్యదర్శి లేఖ ద్వారా సూచించారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ కు సంబంధించిన వివిధ అంశాలను అధ్యయనం చేసేందుకు, పే రివిజన్ కమిషన్ నిపుణులు, అధికారులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం కౌన్సిల్, అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్న నేపథ్యంలో, పెండింగ్‌లో ఉన్న డీఏలు, ఇతర బిల్లులపై చర్చించేందుకు 18న జేఏసీ, ఇతర సంఘాల ప్రతినిధులతో మరో సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శితో జరిగిన చర్చల అనంతరం నిరసను వాయిదా వేస్తున్నట్లు జేఏసీ ప్రకటించింది. అయితే తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ ప్రకటనపై ఉద్యోగులు మాత్రం అసంతృప్తితో ఉన్నారు.

దశల వారి ఉద్యమంగా ప్రకటించిన జేఏసీ ఎలాంటి హామీలు లేకుండానే ఉద్యోగుల ఉద్యమాన్ని నీరుగార్చాయని వాపోతున్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచిన ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల విషయంలో మరోసారి మోసపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





2 లో

## ఇందూరు అభివృద్ధికి

# నిధులు మంజూరు చేయండి

### సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్

నిజామాబాద్ , బతుకమ్మ : నియోజకవర్గ అభివృద్ధికి సహకరించి నిధులు మంజూరు చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కోరారు. అసెంబ్లీ లో బుధవారం సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నగర అభివృద్ధి కొరకు స్పెషల్ ఫండ్ రూ. 200 కోట్లు ఇవ్వాలన్నారు. అలాగే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఫార్మసీ కళాశాల మంజూరు చేయాలని కోరారు. నగరంలో ట్రాఫిక్ సమస్యను దృష్టి పెట్టుకొని ఔటర్ రింగ్ రోడ్‌లను మంజూరు చేయాలన్నారు.

## నేరాల నియంత్రణపై

# సీపీ సమీక్ష సమావేశం

- డయల్ 112 గురించి ముమ్మరంగా ప్రచారం చేయాలి
- సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్ సాయిచైతన్య



2 లో

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి పై నిజామాబాదు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సమగ్ర సమీక్ష సమావేశం పోలీస్ కమీషనర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం నిర్వహించారు.

## ఉచిత శిక్షణను

# సద్వినియోగం చేసుకోవాలి


- నిరుద్యోగ యువతకు కలెక్టర్ భవేష్ మిశ్రా పిలుపు
- పోలీస్ ఉద్యోగార్థుల ప్రీ రిక్రూట్‌మెంట్ శిక్షణ శిబిరం సందర్శన

2 లో




పోలీసు శాఖలో పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన దృష్ట్యా నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. పోలీస్ శాఖలో ఎస్.ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల లో సుమారు 200 మందిని ఎంపిక చేసి, జిల్లా యంత్రాం గం తోడ్పాటుతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రీ-రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ ఏర్పాటు చేశారు.

-నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ



2 లో

ఇంద ల్వాయి మండలంలోని చంద్రా యన్ పల్లి శివారులో బుధవా రం తెల్లవారుజామున 44వ జాతీయ రహదారిపై లారీ బోల్తా పడింది, దీంతో జాతీయ రహదారికి ఇరువైపులా సుమారు ఐదు కిలో మీటర్ల మేర వాహన రాకపోకలు నిలిచిపోయాయి. నాలుగు లైన్లుగా ఉన్న జాతీయ రహదారిని టోల్ ప్లాజా సిబ్బంది రోడ్డు మరమ్మత్తులో భాగంగా రెండు లైన్లు మూసివేయడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.

-ఇందల్వాయి, బతుకమ్మ

## జాతీయ రహదారిపై

# లారీ బోల్తా..

కారును తప్పించే ప్రయత్నంలో బోల్తా పడ్డ లారీ

### సుమారు 5 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్

బతుకమ్మ

10 సెప్టెంబర్ 2026 గురువారం

# ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ఉద్యోగార్థులకు భోజన వసతిని సమకూరుస్తూ రెండు నెలల పాటు నిష్ణాతులచే థియరీ, దేహదారుఢ్య పరీక్షలలో ఉత్తమ ప్రతిభ చాటేలా శిక్షణ అందిస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన భాగ్యకిరణ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు , నిపుణులచే అభ్యర్థులకు మెళకువలు నేర్పిస్తూ, అన్ని విధాలుగా సన్నద్ధం చేసేలా చర్యలు తీసుకున్నారు. జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో కొనసాగుతున్న ప్రీ రిక్రూట్ మెంట్ శిక్షణ శిబిరాన్ని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్యతో కలిసి కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవేష్ మిశ్రా అభ్యర్థులకు విలువైన సలహాలు, సూచనలు అందించారు. రీజనింగ్ ఎబిలిటీ, ఆంగ్లం, గణితం అంశాలలో ఎక్కువ మార్కులు సాధించడానికి పాటించాల్సిన పద్ధతుల గురించి మెళకువలు తెలియజేశారు. ఉద్యోగార్థులకు తానే స్వయంగా నైపుణ్య సామర్థ్య పరీక్షలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగాలకు విపరీతమైన పోటీ నెలకొని ఉన్న ప్రస్తుత తరుణంలో ఏకాగ్రత, పట్టుదలతో ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తేనే కొలువు సాధించగల్గుతారని సూచించారు. గమ్యాన్ని చేరుకునే వరకు నిరంతర ప్రయత్నాన్ని కొనసాగిస్తూ ధృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలని మార్గనిర్దేశం చేశారు. ప్రపంచంలో అసాధ్యం అన్నది ఏదీ లేదని, సరైన ప్రణాళిక, కష్టపడే తత్వం, సానుకూల దృక్పథంతో కూడిన కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చని ఉద్యోగార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందింపజేశారు. రెండు నెలల పాటు సెల్ ఫోన్, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని, ముందస్తు శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. అంకితభావం, పట్టుదల, ఏకాగ్రతతో చదువుతూ ఉచిత శిక్షణ తరగతులను కొలువుల సాధనకు అనుకూలంగా మలచుకోవాలని సూచించారు. అనవసర భయాలను విడనాడి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని,



నిరంతర సాధన ద్వారా పోలీస్ రిక్రూట్ మెంట్ పరీక్షలో మెరుగైన ఫలితాలు సాధించేలా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ, హైదరాబాద్ లో అందించే కోచింగ్ కు ఏమాత్రం తక్కువ కాకుండా మరింత మెరుగైన మెటీరియల్ తో పాటు, నిష్ణాతులైన ఫ్యాకల్టీచే స్థానికంగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేయించామని చెప్పారు. ప్రీ రిక్రూట్ మెంట్ ట్రైనింగ్ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ అన్ని విధాలుగా తోడ్పాటును అందించారని జిల్లా పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. నిరుద్యోగ యువతకు సరైన మార్గదర్శకత్వం అందించడం పోలీస్ శాఖ సామాజిక బాధ్యతలో భాగమని తెలిపారు. అర్హత కలిగిన సమర్థవంతులైన అభ్యర్థులు పోలీస్ ఉద్యోగాలను సాధించి, ప్రజలకు సేవలందించాలనే సంకల్పంతో జిల్లా యంత్రాంగం సహకారంతో ఈ ఉచిత ప్రీ-రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. దీని ప్రాధాన్యతను అభ్యర్థులు గుర్తెరగాలని, క్రమం తప్పకుండా తరగతులకు హాజరై, నిరంతర సాధన చేయాలని సీ.పీ సూచించారు. రెండు నెలల పాటు వినోదాలు, వేడుకలకు దూరంగా ఉండి, ఏకాగ్రతతో కృషి చేస్తే పోలీస్ శాఖలో చేరాలనే కలను సాకారం చేసుకోగల్గుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి, భాగ్యకిరణ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ భాగ్య కిరణ్, నిజామాబాద్ ఏ.సీ.పి ప్రకాష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై సీపీ సమీక్ష సమావేశం

నిజామాబాద్ డివిజన్ ఏ.సీ.పీ , సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు , ఎస్.హెచ్. ఓ లు , ఎస్సైలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రాష్ట్ర డిజీపీ ఆదేశాల మేరకు డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక దాడులు కొనసాగించాలని, అక్రమ రవాణాలో పాలొనే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని , ఆన్‌లైన్ మోసాలకు గురైన బాధితులకు వెంటనే స్పందించి సహాయం అందించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లలో ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని , ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిం చాలని సూచించారు. రిసెప్షన్ నిర్వహణ , రికార్డుల నిర్వహణ , స్టేషన్ పరిశుభ్రత ,సిబ్బంది క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత విస్తరించి , నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించాలని అధికారులకు సూచించారు. చివరిగా శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు.ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకొని , రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లను గుర్తించి , సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబంధ నల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. డయల్ 112 గురించి ప్రజల వద్దకు చేరే విధంగా అనుక్షణం కృషి చేయాలన్నారు. రాబోయే పండుగల నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని , వాహనాల తనిఖీలు 24/7 తనిఖీలు చేయాలని , వాహనాల తనిఖీలు సమయంలో సిబ్బంది అలసత్వం పనికిరాదని తెలిపారు. ఈ సమావేశంలో నిజామాబాద్ ఏసిపి ప్రకాష్ యాదవ్ , సి.సి.ఆర్.బి ఎ.సి.పి గురునాయుడు , సి.సి.ఆర్బి ఇన్స్పెక్టర్ అంజయ్య , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , సీ.ఐ లు, ఎస్ హెచ్ఓలు, ఎస్సైలు , ఐటి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ జేఏసీ చలో హైదరాబాద్ వాయిదా

జేఏసీ నాయకులు ఉద్యోగుల నమ్మకాన్నివమ్ము చేస్తూ ఏమీ సాదించకుండానే వాయిదాలు వేయడం తప్ప పోరాటాలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగులను ప్రభుత్వం కాదు మోసగించేది ఎంప్లాయిస్ జేఏసీనే అని, సంఘాలను అడ్డంపెట్టుకొని దందాలలో పీకల్లోతు కేసులు ఉన్నవాళ్లు సభ్యుల హక్కులు ఇంకేం సాదిస్తారనే చర్చ జరుగుతుంది. ప్రభుత్వానికి దయ కలిగినప్పుడు తీసుకోవడమే తప్పితే , వాళ్ళు ఇప్పించేదిలేదు . . . మనకు వచ్చేది లేదని సగటు ఉద్యోగి వాపోతున్నారు. ప్రతిపక్షాలు సైతం ఇతర సంఘాలు సైతం జేఏసీ ఆకస్మికంగా నిరసనను వెనక్కి తీసుకోవడంపై పలు విధాలుగా వ్యాఖ్యలు చేస్తున్నారు.

## కాలేజ్ అపిలియేషన్ కోసం లంచం

సంగారెడ్డి జిల్లాలో వికాస్ వొకేషనల్ జూనియర్ కాలేజ్' గుర్తింపు (అఫిలియేషన్) పునరుద్ధరణకు అవసరమైన తాత్కాలిక గుర్తింపు గడువు పెంపు ప్రక్రియలో భాగంగా, తనిఖీ నిర్వహించి నివేదిక సమర్పించేందుకు డీఐఈఓ రూ, 50 వెల లంచం డిమాండ్ చేసారు.డీఐఈఓ మొదట రూ. 30,000 తీసుకున్నారు. బుధవారం తన కార్యాలయంలో మిగిలిన రూ. 20,000 తీసుకుంటుండగా ఆయన పట్టుబడ్డారు. ఆయన వద్ద ఉన్న లంచం సొమ్మును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సదరు అధికారిని అరెస్టు చేసి, ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తున్నారు. ఈ కేసుపై విచారణ కొనసాగుతోంది.

# అలీసాగర్ ఎత్తిపోతల పథకం కింద
# కొస్లీ పంప్ హౌజ్ నుండి సాగునీటి విడుదల

### నీటిని విడుదల చేసిన ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డి





బోధన్, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లాలో ఖరీఫ్ లో సాగు చేసిన పంట పొలాలకు సాగునీరు అందించాలన్న రైతుల కోరిక మేరకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిల కృషి ఫలితంగా గుత్పా, అలీ సాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సాగు నీరు అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు అంగీకరించిన విషయం తెల్సిందే. వరి పంట పొట్ట దశలో ఉన్న నేపథ్యంలో 10 రోజులకు ఒక్కసారి విడతల వారీగా సాగునీరు అందించాలని రైతుల విజ్ఞప్తి మేరకు గుత్ప, అలీ సాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా నిజాం సాగర్ నుంచి నీటిని విడుదల చేయాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి అందుకు అవసరమైన ఆదేశాలను అధికారులకు జారీ చేశారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి లు అలీ సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పరిధిలోని నవీపేట్ మండలం కొస్లీ పంప్ హౌజ్ వద్ద నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి బటన్ నొక్కి నీటిని విడుదల చేశారు. నీటి విడుదలతో నవీపేట్, రెంజల్, ఎడపల్లి, నిజామాబాద్ రూరల్ , డిచ్ పల్లి, మాక్లూర్, 6 మండలాల పరిధిలోని సుమారు 53793 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. 10 రోజుల పాటు 540 క్యూ సెక్కుల నీటిని విడుదల చేయనున్నారు.దీంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తూ.. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు ప్రభుత్వ సలహాదారులు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో అన్నదాతలు సాగునీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం సాగునీటిని విడుదల చేస్తోందని పేర్కొన్నారు. ఎక్కడ కూడా లీకేజీ సమస్యలు లేకుండా చివరి ఆయకట్టు వరకు నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,రాష్ట్ర గీత పారిశ్రామిక కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, తాహెర్ బిన్ హందాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై లారీ బోల్తా..



హైవే అధికారులు, టోల్ ప్లాజా సిబ్బంది ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని చంద్రన్ పల్లి గ్రామానికి చెందిన పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అతివేగంగా వస్తున్న లారీ ఎదురుగా ఉన్న కారును తప్పించే క్రమంలో ఈ ప్రమాదం సంభవించింది, దీంతో విషయం తెలుసుకున్న టోల్ ప్లాజా సిబ్బంది భారీ క్రేన్ సహాయంతో బోల్తా పడిన లారీని తొలగించే ప్రయత్నం చేసినప్పటికీ సుమారు జాతీయ రహదారికి ఇరువైపులా 5 కిలోమీటర్ల మేర వాహన రాకపోకలు స్తంభించిపోయాయి, సంఘటన స్థలానికి ఇందల్వాయి పోలీసులు చేరుకొని స్తంభించిన వాహన రాకపోకలను ఉదయం 6 గంటలకు క్రమబద్ధీకరించారు.

## ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న కల్లు విక్రయిస్తున్న దుకాణాలపై చర్యలు తీసుకోవాలి:

### విద్యాసంస్థల సమీపంలోని కల్లు దుకాణాలను తొలిగించాలి

### మత్తు పదార్థాల వినియోగంపై ప్రత్యేక దాడులు నిర్వహించాలి

### ఎక్సైజ్ అధికారికి ఆర్ ఎస్ పి వినతి



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :కృత్రిమంగా నిషేధిత మత్తు పదార్థాలను వినియోగించి కల్లు తయారు చేయడమే కాకుండా, ప్లాస్టిక్ కవర్ లో కల్లు విక్రయిస్తున్న కల్లు దుకాణలపై చర్యలు తీసుకోవలని రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ డిమాండ్ చేసింది.ఆర్ ఎస్ పి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ పిర్యాదు చేసారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కటారి రాములు మాట్లాడుతూ...నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా కల్లు దుకాణాల్లో ప్లాస్టిక్ వినియోగం విచ్చలవిడిగా జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ కవర్లలో కల్లు విక్రయించడం వల్ల ప్రజల ఆరోగ్యం క్రమంగా దెబ్బతింటోందని, దీనిపై ఎక్సైజ్ శాఖ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా కొన్ని కల్లు దుకాణాలు, డిపోలలో అధిక మోతాదులో గుల్‌ఫారం, అల్ప్రాజోలం,క్లోరోఫామ్ వంటి మత్తు పదార్థాలను కలుపుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇటువంటి అక్రమాలపై ప్రత్యేక దాడులు నిర్వహించి బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.నిజామాబాద్ నగరంలోని దుబ్బ ప్రాంతంలో అల్ఫోర్స్ విద్యాసంస్థ సమీపంలో, అలాగే ఫూలంగ్ ప్రాంతంలో స్టార్ వరల్డ్ విద్యా సంస్థకు ఆనుకుని ఉన్న కల్లు దుకాణాలను వెంటనే వేరే ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు. విద్యాసంస్థలు, దేవాలయాలు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలకు సమీపంలో కల్లు దుకాణాలు ఉండటం విద్యార్థులు, యువత మరియు ప్రజలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కల్లు దుకాణాలు, కల్లు డిపోలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న దుకాణాల లైసెన్సులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని, ఎక్సైజ్ శాఖ వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే అక్రమాలను అరికట్టే వరకు ఆర్ఎస్పి ప్రజా ఉద్యమాలను కొనసాగిస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు పిట్ల నరేష్, గోపాల్ సింగ్ ఠాగూర్, సూర్య పాల్, సునీల్ పాల్గొన్నారు.

# ఇందూరు అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

### సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

గతంలోనూ అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ప్రధానంగా ఇందూరులో మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని, కళాభారతి పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలన్నారు. రాజారాం స్టేడియం ఆధునికీకరణ తో పాటు పాత కలెక్టరేట్ మైదానంలో సింథటిక్ ట్రాక్ తో కూడిన స్టేడియం, అలాగే ఇండోర్ స్టేడియం మంజూరు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన ఇందూరు ఖిల్లా రామాలయం అభివృద్ధి తో పాటు రెవెన్యూ శాఖ నుంచి దేవాదాయ శాఖకు బదిలీ చేయాలన్నారు. జిల్లా జనరల్ ఆసుపత్రిలో మరమ్మత్తులు, మౌలిక సౌకర్యాలకు నిధులు విడుదల చేయాలని, వైద్యులు సిబ్బంది కొరత లేకుండా చూడాలని కోరారు. ముఖ్యంగా బస్టాండ్ ఆధునికీకరణ పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

### సీఎంను కలిసిన ఆర్మూర్ ఎమ్మెల్యే

ఆర్మూర్ మున్సిపల్ పట్టణ అభివృద్ధికి 100 కోట్లు నిధులు కేటాయించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసారు. బుధవారం సచివాలయంలో సీఎంను కలిసి ఆర్మూర్ పట్టణ మున్సిపల్ నూతన భవన నిర్మాణం కు 7.50కోట్లు నిధులు మంజూరు చేసి అన్ని అనుమతులు ఇవ్వాలని కోరారు.

నియోజకవర్గం లోని పలు పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేయగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# ఒకరిపై హత్యయత్నం ఒకరికి ఐదేళ్ల కఠిన కారాగారం

నిజామాబాద్ లీగల్, బతుకమ్మ బర్త్ డే పార్టీలో డిజే సౌండ్ ఎక్కకు పెట్టవద్దు అన్నందుకు మనసులో కక్ష పెంచుకుని ఒక వ్యక్తిని కతం చేద్దామనుకుని కత్తితో కడులో పొడిచి హత్యయత్నం చేసిన కేసులో షేక్ గౌస్ కు ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విదిస్తూ నిజామాబాద్ సెషన్స్ జడ్జి జీవిఎన్ భారత లక్ష్మీ బుధవారం తీర్పు చెప్పినట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ధర్పల్లి రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.పిపి తెలిపిన వివరాలు నవీపేట్ మండలం ధర్యాపూర్ గ్రామ నివాసులైన షేక్ అమన్, షేక్ గౌస్ లు అన్నదమ్ములు అమన్ బర్త్ డే సందర్భంగా ఇంటి బయట వేడుకలు జరుపుకునే సమయంలో డిజే సౌండ్ ఎక్కువగా పెట్టడం మూలంగా సౌండ్ తో ఇబ్బందిగా ఉన్నదని షేక్ సోహెల్ అనే యువకుడు అభ్యతరం తెలిపి అన్నదమ్ములిద్దరు ఎంతకు పట్టించుకున పోయేసరికి నవీపేట్ పోలీస్ లకు ఫోన్ కాల్ చేయడంతో వారు సంఘటన స్థలంకు వచ్చి డిజే సౌండ్ ను ఆపివేయించడంతో ఇది మనసులో పెట్టుకున్న షేక్ గౌస్ కక్ష పెంచుకుని సోహెల్ ను కతం జెద్దామని నిర్ణయించుకుని 2024 నవంబర్, 18 న అర్ధరాత్రి గ్రామంలో తన స్నేహితులతో మాట్లాడుతున్న గౌస్ పై తాను తెచ్చుకున్న కత్తితో కడుపులో పొడిచి తీవ్రమైన గాయాలు చేసి హత్యయత్నం చేశాడనే నేర అభియోగాలు కోర్టు నేర న్యాయ విచారణలో రుజువయినట్లు నిర్ధారిస్తూ సెషన్స్ జడ్జి తీర్పు చెబుతూ భారతీయ న్యాయ సంహిత ప్రకారం ఐదు సంవత్సరాల కఠిన జైలుశిక్షతో పాటు వేయి రూపాయలు జరిమానా విదించినట్లు పిపి రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. జరిమానా చెల్లించని యెడల అదనంగా రెండు నెలల జైలుశిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారని ఆయన వివరించారు.

# కలెక్టరేట్‌లో ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలు

నిజామాబాద్ అర్బన్ , బతుకమ్మ : ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం (కలెక్టరేట్)లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకలకు అదనపు కలెక్టర్ భుజంగరావు ముఖ్య అతిథిగా విచ్చేసారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాళోజీ నారాయణ రావు అందించిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ సాధన ఉద్యమంలో కాళోజీ సాహిత్య స్ఫూర్తి, ఆయన రచనలు ప్రజల్లో గొప్ప చైతన్యాన్ని నింపాయని, కాళోజీ ఆలోచనా విధానాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. సామాజిక సమస్యలపై కాళోజీ నిర్మోహమాటంగా, నిక్కచ్చిగా స్పందించేవారని అన్నారు. విద్యార్థి దశ నుండే నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప నాయకుడు కాళోజీ అని కొనియాడారు.

ఈ కార్యక్రమములో డీఆర్ఓ గీత, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.






# ఎన్నికల సవరణ పేరుతో ఓట్ల తొలగింపు సరైంది కాదు

## సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్

ఇందూర్, బతుకమ్మ : ఎస్ఐ ఆర్ పేరుతో జరుగుతున్న ఓటర్ ప్రక్రియలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు కోటి మంది ఓటర్లకు నోటీసులు ఇచ్చి ఓటర్ లిస్ట్ లో పేర్లను తొలగించాలని ప్రయత్నం చేయటం సరైనది కాదని సిపిఎం పార్టీ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్ అన్నారు. బుధవారం సీపీఎం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న కారణాలు చూస్తూ ఓటర్ల పేర్లు తప్పు ఉన్నాయని సాకుతో అర్హులైన వారిని కూడా ఓట్లు వేయకుండా చేయాలనే కుట్ర కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తుందని బిజెపికి వ్యతిరేకంగా పడే ఓట్లను ఓటర్ లిస్టులో లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. సరైన సాక్షాలు చూపించమని నోటీసులు జారీ చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ఓటర్లు తమ పేర్లను కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. స్థానికంగా బూత్ లెవెల్ ఆర్గనైజర్ల ద్వారా ఓటరు వారేనా కాదా అనే సమాచారం తీసుకుంటే సరిపోతుందని, లేదా ఎవరైనా కంప్లైంట్ చేస్తే విచారణ జరిపి వాటిని రద్దు చేస్తే అభ్యంతరం లేదని, కానీ వలస కార్మికులు అందుబాటులో లేరనే పేరుతో పేరులో అక్షరం పొరపాటు ఉన్నదని సాకుతో ఇంటి పేరులో మార్పు వచ్చిందని కారణంతో అసలు ఓటర్ లిస్టు లోనే పేర్లు లేకుండా చేయటమంటే ప్రభుత్వం యొక్క అసలు విషయం అర్థం అవుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం తమకు




వ్యతిరేకంగా పడే ఓట్లను ప్రధానంగా మైనార్టీల ఓట్లను లేకుండా చేయాలనే కుట్ర చేస్తుందని ఆయన ఆరోపించారు .కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ రాష్ట్రంలో విస్తృత ప్రచార క్యాంపియన్ కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ద వెంకట్ రాములు ,పల్లపు వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు, సుజాత, నన్నేసాబ్, జంగం గంగాధర్ ,వేషాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# తాల్లారాంపూర్‌లో పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

## ఇంచార్జ్ సర్పంచ్ చాట్ల జనార్థన్

ఏర్గట్ల,బతుకమ్మ: తాళ్ల రాంపూర్ గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తాళ్ల రాంపూర్ గ్రామ ఇంచార్జ్ సర్పంచ్ చాట్ల జనార్ధన్ చేతుల మీదుగా స్కూల్ విద్యార్థులకు ఏకరూప దుస్తులను బుధవారం పంపిణీ చేయడం జరిగింది.ఇట్టి సందర్భంగా ఇంచార్జ్ సర్పంచ్ చాట్ల జనార్ధన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద,మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని వసతులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని తాము చదువుకున్న పాఠశాలకు గ్రామానికి అలాగే తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ సర్పంచ్ చాట్ల జనార్ధర్, ఏర్గట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోమరగిరి కృష్ణ చారి,తాళ్లరాంపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాంపల్లి శ్రీనివాస్,మరియు ఉపాధ్యాయ బృందం స్కూ ల్ విద్యార్థులు పాల్గొన్నారు.



# కారేగాం తాండాలో రూ.70 లక్షల అభివృద్ధి పనులకు భూమిపూజ

చందూర్, బతుకమ్మ : చందూరు మండలంలోని కారేగాం తాండా గ్రామంలో ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల ద్వారా మంజూరైన సుమారు రూ. 70 లక్షల విలువైన సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు గ్రామ సర్పంచ్ డాక్టర్ రామావత్ లాల్ సింగ్ భూమిపూజ నిర్వహించారు. ఈ నిధులతో గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు కూడా శ్రీకారం చుట్టారు. గ్రామంలో మౌలిక వసతులను మెరుగుపరచి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు, అర్హులైన పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకుంటూ కారేగాం తాండాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ డాక్టర్ రామావత్ లాల్ సింగ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంలో సహకరించిన ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలరాం, జ్యోతి, కాంగ్రెస్ పార్టీ బూత్ అధ్యక్షులు వసంత్ రావు, సంతోష్, సరియా, ప్రేమ్, గ్రామ పెద్దలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ జ్ఞాన సరస్వతి ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల ప్రధానాచర్యులుగా లావణ్యలత

ఇందూర్, బతుకమ్మ : నిజామాబాద్ నగరం లోని సుభాష్ నగర్ లో గల శ్రీ జ్ఞాన సరస్వతి ప్రభుత్వ సంగీత,నృత్య పాఠశాలకునూతన ప్రధానాచార్యులు గా ఎస్.లావణ్యలత పదోన్నతి పై నియమితులయ్యారు. బుధవారం పాఠశాలలో లావణ్యలత బాధ్యతలు స్వీకరించగా, పాఠశాల సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కొరకు అందరి సహకారం కావాలని కోరారు.



## గిరిరాజ్ కళాశాలలో ఘనంగా “తెలంగాణ భాషా దినోత్సవ కార్యక్రమం”

### మన మాండలిక భాషే మన ఆత్మ గౌరవం

### ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి రామ్మోహన్ రెడ్డి.




నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో బుధవారం కొరవి గోపరాజు తెలుగు విభాగం ఆధ్వర్యంలో “ తెలంగాణ భాషా దినోత్సవ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ...”మన మాండలిక భాషే మన ఆత్మ గౌరవం అని అన్నారు. ఆంగ్ల మాధ్యమంలో చదువులు కొనసాగడం వల్ల మన మాతృభాష వాడకం తగ్గిపోతుందని, మనం తెలుగు భాషను మరవరాదని అన్నారు. తెలుగు విభాగం అధిపతి డా. రామస్వామి మాట్లాడుతూ భాష కేవలం సంభాషణకే పరిమితం కాదని, అది మన చరిత్రను, అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెబుతుందని, సంస్కృత ప్రభావం లేని, తెలంగాణ యాసనే అసలు సిసలైన తెలుగు భాష అని, తెలంగాణ మాండలికాన్ని సాహిత్యంలో బలంగా వాడి పలుకుబడుల భాషకు ప్రాధాన్య కల్పించిన కాళోజీ సేవను, కృషిని కొనియాడారు. రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ భాషకు, యాసకు గౌరవం పెరిగిందని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్ రంగరత్నం, టీయూ ఈసి మెంబర్ డా.దండుస్వామి, వినయ్ కుమార్, కె.రంజిత, ప్రతిభ, సుభాషిణి దేవి, రాహుల్, నహీదా బేగం, రమేష్ గౌడ్, అనసూయ, ముత్తెన్న, రామకృష్ణ, భరత్ రాజ్ తెలుగు అధ్యాపకులు డా.శమంత, డా.శ్రీనివాస్, రాజేశ్వర్, గంగాధర్, రాధిక, అర్చన, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నాంపల్లికి విద్యుత్ ఉద్యోగుల సన్మానం



ఇందూర్, బతుకమ్మ : మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ కోరు కమిటీ మెంబర్ గా రేణికుంట నాంపల్లి నియామకం కావడంతో బుధవారం నగరంలోని విద్యుత్ డివిజనల్ ఇంజనీరింగ్ కార్యాలయం ఆవరణలో విద్యుత్ ఉద్యోగులు, వివిధ యూనియన్లు, అసోసియేషన్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాంపల్లి మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆశీస్సులతో కార్యకర్త స్థాయి నుండి ఈ స్థాయికి వచ్చాను కాబట్టే రాష్ట్రంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్యను బలోపేతం చేస్తూ మాదిగ జాతి తో పాటు అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు. కృష్ణ మాదిగ సూచనలు తూచా తప్పకుండా పాటిస్తూ వారి బాటలో నడుస్తానని తెలిపారు. తనను సన్మానించిన విద్యుత్ సంఘాల నాయకులకు నాంపల్లి కృతజ్ఞతలు తెలిపారు. సన్మానించిన వారిలో 1104 కంపెనీ అధ్యక్షులు రఘునందన్, ఎస్సీ, ఎస్టీ సంఘం నాయకులు గంగారం, శంకర్, నాగరాజు, వివో టి నాయకులు శివాజీ, ఎస్టీ సంఘం నాయకులు చంద్రశేఖర్, వీరాజీ, మోతిలాల్,గంగాధర్, నాగభూషణం, సాయిలు పాల్గొన్నారు.

# ఉద్యమ స్ఫూర్తి కాలోజీ నారాయణ

మోర్తాడ్ బతుకమ్మలితెలంగాణ ఉద్యమంలో తనదైన శైలిలో ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిన కాలోజి నారాయణ సేవలు మరువలేనివని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం కాళోజి జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### పెండింగ్ ఫీజు బకాయాలను

# విడుదల చేయాలి

### నాలుగు సంవత్సరాల నుండి ఫీజు బకాయిలు రాక కళాశాలల ఇబ్బందులు



కామారెడ్డి, బతుకమ్మ : తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యం రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ ప్రాంగణంలో బుధవారం పట్టణంలోని అన్ని డిగ్రీ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు, యాజమాన్యాలు పెండింగ్ ఫీజు బకాయాలను విడుదల చేయాలని కోరుతూ మానవహారం నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ అధ్యయన సమాలోచన కేంద్రం టాస్క్ జిల్లా కన్వీనర్ డాక్టర్ బాలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న వైఖరి వల్ల లక్షలాదిమంది విద్యార్థులు కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కోర్సులు పూర్తి అయిన ఫీజు బకాయలు రాకపోవడం తో కళాశాలలో సక్రమంగా నిర్వహించలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. 2021 సంవత్సరం చెల్లించాల్సిన ఫీజు బకాయలు చెల్లించకుండా 2026 బకాయిలను విడుదల చేస్తానని చెప్పి విద్యార్థులను మోసం చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు. చరిత్రలో విద్యార్థులను, నిరుద్యోగులను ఇబ్బందులకు గురిచేసిన ప్రభుత్వాలు అన్ని అధికారాన్ని కోల్పోయాయని,అదే పరిస్థితి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తుందని అన్నారు.ప్రజా పాలన పేరుతో దగా పాలన చేస్తూ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని దానికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల అధ్యాపకులు అమృత దత్తాద్రి, సాయిబాబా, కొడిపాక సత్యనారాయణ,విజయ్ కుమార్,మనోజ్ కుమార్,అనిల్ రెడ్డి,తిరుపతి రెడ్డి,బాబర్, వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా చెట్లు నరికివేసిన వ్యక్తికి రూ.12 వేలు జరిమానా...



రుద్రూర్, బతుకమ్మ : అనుమతులు లేకుండా అక్రమంగా చెట్లు నరికివేసిన వ్యక్తి పై జరిమానా విధించినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. రుద్రూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఆవరణలో అనుమతులు లేకుండా అక్రమంగా చెట్లు నరికివేశారని సమాచారం మేరకు ఫారెస్ట్ అధికారులు నాగేశ్వర్ గౌడ్, రమేష్ రెడ్డి లు ఘటన స్థలానికి చేరుకొని నరికివేసిన చెట్లను పరిశీలించి ఆ వ్యక్తికి రూ. 12 వేలు జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. అనుమతులు లేకుండా అక్రమంగా చెట్లను నరికివేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# జాకోర లిఫ్ట్ ద్వారా ఆయకట్టు పొలాలకు సాగునీటి విడుదల చేసిన పోచారం





బాన్సువాడ, బతుకమ్మ : వర్ని మండలం జాకోర గ్రామంలో జాకోర లిఫ్ట్ ఇరిగేషన్ మోటార్లను ప్రారంభించి ఆయకట్టు పొలాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజులు సాగునీటిని విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పోచారం మాట్లాడుతూ జాకోర లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఆయకట్టు రైతులకు సాగునీరు అందడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమైందని,సాగునీరు అందని ప్రాంతాలకు కూడా నీటిని అందించి, ప్రతి ఎకరాను సాగులోకి తీసుకురావడమే లక్ష్యంగా లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. నిజాంసాగర్ నీరు అందని మంజీరా నది పరివాహక ప్రాంతాల్లోని బీర్కూర్, కోటగిరి, బాన్సువాడ మండలాల్లో కిష్టాపూర్, పోతంగల్, కారేగావ్, హంగిర్గ, కొడిచర్ల, సుంకిని, కొన్నూరు, ఎగ్డోల్లి తదితర ప్రాంతాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించామన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు పనిచేయాలంటే విద్యుత్, ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్సిడీలు అవసరం. అందుకే అవసరమైన చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంతో పాటు, రైతులు మోటార్లు ఏర్పాటు చేసుకుని నిజాంసాగర్ నీటిని పొలాలకు తీసుకెళ్లేలా అవసరమైన సౌకర్యాలు కల్పించామన్నారు. నిజాం ప్రభుత్వం నిర్మించిన నిజాంసాగర్ కాల్వల్లో కొత్తబాది 8వ నంబర్ కాలువ నుంచి 40వ నంబర్ కాలువ వరకు మన బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో ఉన్నాయని కాలం గడిచేకొద్దీ కాల్వలు పాతబడటం వల్ల గండ్లు పడటం, బుంగలు ఏర్పడటం, నీరు వృథా కావడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కాల్వల అభివృద్ధి, గైడ్‌వాల్స్, అవసరమైన రక్షణ పనులు చేపట్టామన్నారు. కాల్వల ద్వారా నీటిని వదిలినప్పుడు మొదటి ఆయకట్టు రైతుకే కాదు... చివరి ఆయకట్టు రైతు పొలానికి కూడా నీరు చేరాలని, ఇదే మా విధానమన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో మొత్తం సుమారు 1.45 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ముందుకు సాగుతామన్నారు. ఇందులో మంజీరా లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల కింద సుమారు 30 వేల ఎకరాలకు, నిజాంసాగర్ కింద సుమారు 90 వేల ఎకరాలకు సాగునీరు అందుతోందన్నారు. నిజాంసాగర్ నీరు అందని జాకోర నుంచి సిద్దాపూర్ వరకు ఉన్న ప్రాంతం కూడా రెండు పంటలు పండించుకోవాలనే సంకల్పంతోనే జాకోర, చందూర్, సిద్దాపూర్ ప్రాజెక్టులను చేపట్టామని, జాకోర, చందూర్, చింతకుంట లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల ద్వారా సుమారు 10 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. అదేవిధంగా రూ.258 కోట్ల అంచనా వ్యయంతో, 1 టీఎంసీ నీటి సామర్థ్యంతో సిద్దాపూర్ రిజర్వాయర్‌ను నిర్మించి సుమారు 14 వేల ఎకరాలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## బాజిరెడ్డి గోవర్ధన్ , ఏనుగు రవీందర్ రెడ్డి మీ చరిత్రలు ప్రజలకు తెలుసు


### నిజామాబాద్ డీసిసిబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి



బాన్సువాడ, బతుకమ్మ : గతకొంతకాలంగా కొంతమంది అనేక రకాలుగా మాట్లాడు తున్నారని, అవకాశం వచ్చినప్పుడు మాట్లాడదామని నేను ఇంతకాలం మాట్లాడలేదని బాజిరెడ్డి గోవర్ధన్ , ఏనుగు రవీందర్ రెడ్డి మీ గత చరిత్రలు మరిచిపోయి మాట్లాడొద్దు... ప్రజలకు అన్నీ తెలుసనని నిజామాబాద్డీసిసిబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. తగిలేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వెంకన్నను అదే గ్రామానికి చెందిన బక్క నారాయణ అనే వ్యక్తి హత్య చేసిన విషయం తెల్సిందే. ఆయన ఏనుగు రవీందర్ రెడ్డి వర్గానికి చెందిన వ్యక్తి కాదా అని ప్రశ్నించారు. గతంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని ఎర్రపాడు గ్రామంలో దళితుల భూములు లాక్కొని సుమారు 300 ఎకరాలు సంపాదించుకున్నారనేది నిజం కాదా? అని అన్నారు. బాజిరెడ్డి బాన్సువాడ ప్రజలు గతాన్ని మరిచిపోలేదని గుర్తు చేశారు. 2004లో మీరు బాన్సువాడ ఎమ్మెల్యేగా గెలిచిన కొద్దికాలానికే మా మేనమామను హత్య చేయించిన విషయం నియోజవర్గ ప్రజలు ఇప్పటికీ మరిచిపోలేదన్నారు. ఆ తర్వాత 2009లో బాన్సువాడ ప్రజలే మీకు తమ తీర్పును ఇచ్చారు. మరి ఇప్పుడు మళ్లీ ఏ ముఖం పెట్టుకుని బాన్సువాడ నియోజకవర్గంలోకి వస్తున్నారు? నిజామాబాద్ రూరల్‌లో మీ రాజకీయ భవిష్యత్తుపై ప్రజల్లో విశ్వాసం తగ్గిందని భావించి, ఇక్కడికి రావాలని మీ అధిష్ఠానం నిర్ణయించిందా? అని ప్రశ్నించారు. అలా వచ్చినా... బాన్సువాడ ప్రజలు మిమ్మల్ని నమ్ముతారని అనుకుంటున్నారా? అన్నారు. బాన్సువాడ ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, ప్రతి విషయాన్ని గుర్తుపెట్టుకుంటున్నారని, ప్రజలకు అన్నీ తెలుసునని అన్నారు.



## బోధన్ లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు



బోధన్, బతుకమ్మ : బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలో రాకాసిపేట ప్రాంతంలో ఉన్న హోటళ్లు, రెస్టారెంట్లు, టీ షాపులు, మండీలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో నిజామాబాద్ ఆహార భద్రతా అధికారి నవిత తనిఖీలు నిర్వహించారు. టీజీ సేఫ్ తెలంగాణ కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం బోధన్ లో తనిఖీలు చేపట్టారు. తనిఖీలలో 3.5 కిలోల పాడైన మయోనైస్, 10 కిలోల పాడైన టమోటాలు, సింథటిక్ ఆహార రంగులు, కృత్రిమ రంగులు కలిపిన చికెన్, రంగులు కలిపిన జిలేబీలు, అపరిశుభ్రమైన పరి స్థితులు గుర్తించబడ్డాయి. పాడైన, సురక్షితం కాని ఆహార పదార్థాలన్నింటినీ అక్కడికక్కడే ధ్వంసం చేసి పారవేశారు. లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తూ, సరైన పరిశుభ్రత ప్రమాణాలను పాటించని 5 ఆహార వ్యాపార సంస్థలకు వ్యాపార కార్యకలాపాలను మూసివేయాలని నోటీసులు జారీ చేశారు. ఎఫ్ఎస్-ఎస్ఏఐ చట్టం ప్రకారం అవసరమైన లైసెన్స్ పొందడంతో పాటు, గుర్తించిన లోపాలను సరిదిద్దే వరకు వ్యాపార కార్యకలాపాలు కొనసాగించరాదని వారికి ఆదేశించారు.



# బాన్సువాడ ఎక్సైజ్ సీఐగా లావణ్య సంధ్య బాధ్యతలు స్వీకరణ

### అక్రమ మద్యం, గుడుంబాపై ప్రత్యేక నిఘా

బాన్సువాడ బతుకమ్మ : బాన్సువాడ ఎక్సైజ్ సీఐగా జి. లావణ్య సంధ్య బుధవారం ఎక్సైజ్ కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు బాన్సువాడ ఎక్సైజ్ సీఐగా విధులు నిర్వహించిన దిలీప్ కుమార్ మంచిర్యాల్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో లావణ్య సంధ్య బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ సిబ్బంది నూతన సీఐకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఐ లావణ్య సంధ్య మాట్లాడుతూ.. బాన్సువాడ ఎక్సైజ్ పరిధిలో అక్రమ మద్యం విక్రయాలు, గుడుంబా తయారీ, అక్రమ మద్యం రవాణాపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఎక్సైజ్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మద్యం దుకాణాలు, బార్లు నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా నిరంతరం పర్యవేక్షణ చేపడతామని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే అక్రమ మద్యం కార్యకలాపాలపై సమాచారం ఉంటే ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలియజేయాలని సీఐ లావణ్య సంధ్య ప్రజలను కోరారు. అక్రమ మద్యం నియంత్రణకు ప్రజలు కూడా ఎక్సైజ్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# 12 న జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయండి

### కాలచక్రంతో కలిసి నడిచి కాలానుగుణంగా కేసులను పరిష్కరించుకుందాం

### నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్ భారత లక్ష్మీ




నిజామాబాద్ లీగల్, బతుకమ్మ : ప్రజల సంక్షేమార్థం చట్టాల రూపకల్పన జరిగిందని, చట్టాలను వినియోగించుకుని సంక్షేమాన్ని మరింత విస్త-తం చేసుకోవాలని నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్ జీవిఎన్ భారత లక్ష్మీ కోరారు. ఈ నెల 12 వ తేదీన జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్న నేపథ్యంలో న్యాయసేవ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ముద్దసాని నీలిమ తో కలిసి జిల్లాకోర్టులోని తన చాంబర్లో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. న్యాయస్థానాలో న్యాయ వివాదాలలో ఉన్న న్యాయార్థులు జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కాలం చాలా విలువైనదని కాలానికి అనుగుణంగా కేసులను పరిష్కరించుకోవడంలోనే కక్షిదారుల విజ్ఞత దాగి ఉంటుందని ఆమె తెలుతు జాతీయ లోక్ అదాలత్ వైపు అడుగులు పడాలని ఆశించారు.రాజీ పద్ధతిలో న్యాయ వివాదాలు పరిష్కరించుకోవడంలో ఇరు పక్షాల విజయమే ఉంటుందని తెలిపారు.బ్యాంక్ ల నుండి రుణాలు తీసుకున్న వారి కేసులు, చెక్ బౌన్స్, మోటారు రోడ్డు ప్రమాద దావాలు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు కొన్ని వందలు రాజీకి వీలున్నవిగా గుర్తించామని ఆమె పేర్కొన్నారు.న్యాయసేవ సంస్థలో ప్రీ లిటిగెషన్ కేసులు పై వాటికి తోడుగా ఉండి పరిష్కారం దిశగా కదిలిస్తున్నామని అన్నారు.విలువైన డబ్బు మరెంతో విలువైన సమయం ప్రజా సమూహాల మధ్య కలిసి రావడానికి ప్రజా న్యాయపీఠలకు మించిన మార్గం లేదని జిల్లాజడ్జి భారత లక్ష్మి వివరించారు.కక్షిదారులు ఎక్కడ ఉన్న ఎలా ఉన్న వారు భౌతికంగా లోక్ అదాలత్ కు హాజరు కాని వారికోసం వాట్సాప్ వీడియో కాల్ ద్వారా హాజరు కావడానికి అవకాశం కల్పిస్తున్నామని ఆమె తెలిపారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ అధికార దుర్వినియోగం చేస్తున్నారు

### అనర్హులకు లైసెన్సులు కట్టబెట్టారు

### వ్యాపారం చేయని కొందరి పేర్లతో ఫోర్జరీ సంతకాలు చేస్తున్నారు

### మాజీ రిటైల్ వెజిటేబుల్ వెండర్ సొసైటీ అధ్యక్షులు మాకు రవి




ఇందూర్, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గాంధీగంజ్ లో చిల్లర కూరగాయల వ్యాపారం చేస్తున్నా వారి లైసెన్సులు రద్దు చేశామని, ఇతరులకు కేటాయిస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాడని మాజీ రిటైల్ వెజిటేబుల్ వెండర్ సొసైటీ అధ్యక్షులు మాకు రవి ఆరోపించారు. బుధవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాకు రవి మాట్లాడుతూ తన తండ్రి ద్వారా సంక్రమించిన చిల్లర కూరగాయల దుకాణం లైసెన్స్ ఆధారంగా 13 సంవత్సరాలుగా కూరగాయల విక్రయం చేస్తున్నానని తెలిపారు. తన తండ్రి 30 సంవత్సరాలు, తాను 13 సంవత్సరాలుగా కూరగాయల అమ్మకాలు చేస్తుంటే నా లైసెన్స్ రద్దు చేస్తామని, తనకు గాంధీ గంజ్ లో కేటాయించిన స్థలాన్ని ఇతరులకు కేటాయిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని వాపోయాడు. తన లైసెన్స్ విషయంలో హైకోర్టును ఆశ్రయించగా కోర్టు ఆదేశాల మేరకు బహిరంగ వేలంలో 40 మందికి మాత్రమే స్థలం కేటాయించారన్నారు. అందులోనూ హోల్ సెల్ లైసెన్స్ ఉన్న వారికే రిటైల్ లైసెన్స్ ను (డబుల్ లైసెన్స్)లను కట్టబెట్టారని ఆరోపించారు. వ్యాపారం చేసుకుంటున్న వారికి షాప్ లు కేటాయించకుండా ఎన్నడు కూరగాయలు విక్రయించని వారికి షాప్ లను కేటాయిస్తున్నారని ఆరోపణలు చేశారు. తప్పుడు అటెండెన్స్ రిజిష్టర్ లను తయారు చేసి కూరగాయల దుకాణాలు పెట్టని,అ మ్మకాలు చేయని వారి పేరుతో అటెండెన్స్ రిజిష్టర్ లో ఫోర్జరీ సంతకాలు చేస్తున్నారని అన్నారు. తాను గాంధీగంజ్ లో వెజిటేబుల్ వెండర్ సొసైటీ అధ్యక్షుడిగా 13 సంవత్సరాలుగా పని చేశానని, చిల్లర కూరగాయల విక్రేతల కోసం పని చేస్తూ వారికి శాశ్వత లైసెన్స్ లు, స్థలం కేటాయింపులకు నిరంతరం పోరాటం చేస్తున్నామని గుర్తు చేశారు. అధికార దుర్వినియోగం చేస్తూ అమాయకులైన పేద కూరగాయల వ్యాపారులపై హక్కులను కాలరాస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వైద్య ఖర్చుల కోసం లక్ష 25 వేల ఎల్,ఓ,సి, అందజేత

బతుకమ్మ,ఏర్గట్ల;మండలా నికి చెందిన రాయన గంగాధర్ కొన్నీ నెలల నుండి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఇట్టి విషయంపై హైదరాబాదులోనీ డాక్టర్ల ను సంప్రదించగా ఏర్గట్ల గ్రామానికి చెందిన రాయని గంగాధర్ కు తప్పనిసరిగా శస్త్రచికిత్స అవసరమని డాక్టర్లు సూచించడంతో రాయని గంగాధర్ కుటుంబ సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వార రాయని గంగాధర్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని వైద్యానికి హాస్పిటల్ లో అవసరమైన ఖర్చుల కోసం బాల్కొండ మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార 1 లక్ష 25 వేల రూపాయల ఎల్ఓసీ నీ మంజూరు చేయించి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వార బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది.ఇట్టి సందర్భంలో బాదిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపద సమయంలో తమ కుటుం బానికి వైద్య ఖర్చులకోసం ఆర్థికంగా తమకు అండగా నిలిచి ఏర్గట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు వైద్య సహాయం కోసం ఎల్ఓసి అందించిన




ఈరవత్రి అనిల్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఏర్గట్ల గ్రామానికి చెందిన రాయని గంగాధర్,వైద్య ఖర్చులకోసం ఆర్థికంగా ఆదుకొని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్ఓసి నీ అందజేసిన ఈరవత్రి అనిల్ కి దోశీచంద రవిరెడ్డి,రేండ్ల రమేష్,జుంగల గణేష్,ఎండీ మునీర్,దొబ్బల మహేష్, రాకేష్,లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఏర్గట్ల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో షాద్‌నగర్ ఎమ్మెల్యేపై ఫిర్యాదు

బతుకమ్మ,ఏర్గట్ల; ఏర్గట్ల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు షాద్ నగర్ ఎమ్మెల్యే కె శంకరయ్య పై ఏర్గట్ల పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ రాజేశ్వర్ కు ఫిర్యాదు పత్రం అందజేయడం జరిగింది. ఇట్టి సందర్భంలో ఏర్గట్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పూర్ణానందం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి ఆయన మరణాన్ని కోరుకుంటున్నామని బహిరంగంగా మాట్లాడటం సరైనది కాదని,ఇలాంటి వ్యాఖ్యలు ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఒక బాధ్యతాయుతమైన ఎమ్మెల్యే ఇలా మాట్లాడటం వల్ల శాంతిభద్రతలకు భంగం కలిగే అవకాశం ఉందని,కావున ఆయనపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఏర్గట్ల ఎస్సై రాజేశ్వర్ కు ఇచ్చిన ఫిర్యాదు పత్రంలో తెలిపారు.అలాగే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నివాసం వద్ద పటిష్టమైన భద్రతను పెంచాలని,ఇట్టి విషయం పై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏర్గట్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పూర్ణానందం, ఏర్గట్ల సర్పంచ్ కొలిప్యాక ఉపేందర్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు బర్మ నరసయ్య,మాజీ ఎంపీటీసీ సున్నపు అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దేవుడు నరసయ్య,బట్టపూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కూతురు చిన్న సాయన్న,నాయకులు నేరెళ్ల నరేందర్,మెరుగు




మహేందర్,అట్లా పోశయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### అంగన్వాడీల పోరాటానికి

# బీఆర్ఎస్ సర్పంచ్ మద్దతు

### సర్పంచ్ ధర్మతేజను ముందస్తుగా అరెస్ట్ చేసిన పోలీసులు



బాన్సువాడ, బతుకమ్మ : అంగన్వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన అంగన్వాడీ టీచర్లను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లోని బీర్కూర్ గ్రామంలో రాత్రివేళ అంగన్వాడీ టీచర్ల ఇళ్ల వద్దకు చేరుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. అంగన్వాడీల పోరాటానికి మద్దతుగా అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న బీఆర్ఎస్ సర్పంచ్ అరిగే ధర్మతేజను కూడా పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు.అంగన్వాడీ టీచర్ల గౌరవ వేతనాన్ని రూ.18 వేలకు పెంచడంతో పాటు పీఆర్సీ ప్రకటించాలని, ప్రాథమిక విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే విలీనం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న తమను ముందస్తుగా అరెస్ట్ చేయడం హక్కులను అణచివేయడమేనని అంగన్వాడీ టీచర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా అంగన్వాడీ టీచర్లను రాత్రివేళ ఇళ్ల వద్దే అరెస్ట్ చేయడం సరికాదని వారు మండిపడ్డారు. తమ సమస్యలపై ప్రభుత్వం స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీల ఉద్యమానికి మద్దతుగా నిలిచిన బీఆర్ఎస్ సర్పంచ్ అరిగే ధర్మతేజను అరెస్ట్ చేయడాన్ని కూడా వారు తప్పుబట్టారు. ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అవసరమైతే ప్రతిపక్ష పార్టీలతో కలిసి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాగమణి, సవిత, సరిత తదితర అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# పర్మిషన్ లేని దాబాలు, రెస్టారెంట్లపై NHAI అధికారుల కొరడా

### హైదరాబాద్ - నాగపూర్ జాతీయ రహదారి NH-44 పై అక్రమంగా ఏర్పాటు చేసిన దాబాలు, రెస్టారెంట్లపై NHAI అధికారులు కొరడా




బతుకమ్మ భిక్కనూరు:భిక్కనూర్ మండల పరిధిలోని జాతీయ రహదారి కి ఇరువైపులా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఫ్యామిలీ రెస్టారెంట్ ల తో పాటు పలు దాబాల వద్ద బుధవారం జీజదీ తో NHAI అధికారులు తవ్వకాలు చేపట్టి ఆక్రమణలను తొలగించారు. NHAI నిబంధనల ప్రకారం జాతీయ రహదారి పక్కన హోటల్, దాబా ఏర్పాటు చేయాలంటే తప్పనిసరిగా NHAI నుండి అనుమతి తీసుకోవాలని, సర్వీస్ రోడ్డు, డ్రైనేజీ, పార్కింగ్ స్థలంకు తప్పనిసరి అనుమతులు తీసు కోవాలని పలుమార్లు వారికి సూచించిన పట్టించుకోవడంలేదని అధికారులు తెలిపారు పలు చోట్ల అనుమతులు లేకుండానే బోర్డులు పెట్టి వ్యాపారాలు చేస్తున్నారని, దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరుగు తున్నాయని ఫిర్యాదులు రావడంతో ఈ చర్యలు తీసుకున్నామ న్నారు. అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని, లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని NHAI అధికారులు హెచ్చరించారు. NHAI స్థలంలో ఉన్న అక్రమ బోర్డులు, తాత్కాలిక నిర్మాణాలను కూడా తొలగిస్తున్నట్లు తెలిపారు.

# చట్టపరమైన చర్యలు తీసుకోవాలి...!

మోర్తాడ్, బతుకమ్మ తెలంగాణ ఉద్యమ రథ సారధి, తొలి ముఖ్యమంత్రి ఒ ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మరణాన్ని కోరడాన్ని ఖండిస్తూ మంగళవారం కొన్ని సామాజిక మాధ్యమాల సాక్షిగా కాంగ్రెస్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా తప్పు పడుతూ ఆయన పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మోర్తాడ్ పోలీస్ స్టేషన్లో SI. రాములు కు రాత పూర్వకంగా మండల దీ=చా పార్టీ అధ్యక్షులు కల్లెడ ఏలీయా ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ నాయకుల తో ఫిర్యాదు చేయయడం జరిగింది. కార్యక్రమంలో మోర్తాడ్ సర్పంచ్ బోగ ఆనంద్, PACS చైర్మన్ కల్లెం అశోక్,మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్,ఉప సర్పంచ్ సామ శ్రీనివాస్, గోపిడీ సత్యనారాయణ, మహిపాల్, ఇంతియాజ్, యూసుఫ్, ఏనుగు రాజేశ్వర్, మాజీ సర్పంచ్ రాజేందర్, మాజీ ఎంపీటీసీ అశోక్, సుభాష్, గనసాయి శ్రీనివాస్, టోసిప్ మొబిన్, అబ్బు తదితరులు పాల్గొన్నారు.



# ఇద్దరు కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్




నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లాలో ఇద్దరు కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందిన వారిని అభినందించిన పోలీసు కమిషనర్ సాయిచైతన్య అభినందించారు. తెలంగాణ రాష్ట్ర డి.జి.పి ఆదేశానుసారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇద్దరు కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందడంతో సీపీని కలిసారు. గత కొంతకాలంగా ప్రమోషన్ గురించి ఎదురు చూస్తున్నటువంటి కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ రావడంతో సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుళ్లుగా ప్రమోషన్ పొందిన గణేష్, వినోద్ కుమార్ లకు సీపీ శుభాకాంక్షలు తెలిపారు.



### పుట్టినరోజు సందర్భంగా....



మోర్తాడ్, బతుకమ్మలి మోర్తాడ్ మండలంలోని శెట్ పల్లి గ్రామానికి చెందిన మిథున్ చక్రవర్తి బాచ్చే వాల్ పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు బాచ్చే వాల్ పద్మ, శ్రీనివాస్ శెట్ పల్లీ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, ఎస్సీ కాలనీ పాఠశాల మూడు పాఠశాలల్లో నోట్ పుస్తకాలు పెన్నులు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేసి బోజన చేయించారు. కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 13వ వార్డులోని వడ్ల సంఘంలో ఎస్ఐఆర్ నోటీసులు

### నోటీసులు అందుకున్న వారు తప్పనిసరిగా వివరాలు సమర్పించాలి.



13వ వార్డు కౌన్సిలర్ ఖలేఖ్.బాన్సువాడ బతుకమ్మ : బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులోని వడ్ల సంఘంలో బుధవారం ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోంది. ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ఓటర్లు తమకు సంబంధించిన వివరాలు, అవసరమైన పత్రాలను సంబంధిత అధికారులకు సమర్పించుకోవాలని 13వార్డు కౌన్సిలర్ ఖలేఖ్ సూచించారు. ఓటర్ల జాబితాలో పేర్లు, చిరునామా, కుటుంబ సభ్యుల వివరాలు తదితర అంశాలను పరిశీలించేందుకు ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. నోటీసులు అందుకున్న వారు నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులోగా అవసరమైన వివరాలు సమర్పించి ప్రక్రియకు సహకరించాలని కోరారు. ఎవరైనా వివరాల విషయంలో సందేహాలు ఉన్నా, పత్రాలు సమర్పించే విషయంలో ఇబ్బందులు ఎదురైనా సంబంధిత అధికారులను సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు.


# ప్రజలతో మమేకమై ప్రజా కవిత్వాలు వెదజల్లిన కాళోజి

నిజామాబాద్ లీగల్, బతుకమ్మ

కాళోజి నారాయణ రావును కాళన్న గా పిలుచుకునే కుటుంబ సభ్యునిగా తెలుగు సమాజంలో మమేకమైపోయిందని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నీలకంఠ రావు తెలిపారు. జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హల్ తెలంగాణ వైతాళికులు కాళోజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బార్ ఉపాధ్యక్షుడు ఆవుల నారాయణ రావు,ప్రధాన కార్యదర్శి నల్ల సుభాష్ రెడ్డి,సీనియర్ న్యాయవాదులు జగదీశ్వర్ రావు, శ్రీహరి ఆచార్య,ఎన్ ఎల్ శాస్త్రి, భాస్కర్ రావు లతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం నీలకంఠ రావు మాట్లాడారు. ప్రజల భాదనే తన భాధగా మలిచి నా గొడవ అనే కవిత సంకలనాన్ని రాసిన గొప్ప సాహితీవేత్త కాళోజి అని అన్నారు. నిజామ్ కు వ్యతిరేకంగా, బ్రిటిష్ వలస పాలనను తుదముట్టించాలనే రెండు ఉద్యమాలతో పెనవేసుకున్న పేగుబంధం కాళోజీ సొంతమని అన్నారు.న్యాయ శాస్త్రం అభ్యసించిన న్యాయవాద వృత్తి కంటే ప్రజా ఉద్యమాలకే కాళోజీ ప్రధాన్యం ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. కాళోజీ సాహిత్యం, కవితలు తెలంగాణ సమాజానికి కరదీపికలుగా ఊయోగపడి సమాజ ప్రగతికి దారితెన్నులు అవుతాయని ఆయన తెలిపారు.బార్ ప్రధాన కార్యదర్శి నల్ల సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల మనిషిగా కాళోజీ ప్రజా జీబితానికే అంకితమైన గొప్ప జీవితమని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు బాగిర్తి సాయిరెడ్డి,మాణిక్ రాజు, ఎండల ప్రదీప్,సురేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు




## ఏర్గట్ల ఉన్నత పాఠశాలలో కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు




బతుకమ్మ,ఏర్గట్ల; తెలంగాణ యాసే శ్వాసగా బ్రతికిన తెలంగాణ పోరాటయోధుడు ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఏర్గట్ల ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు మునిరుద్దీన్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో జన్మించిజీవితమంతా తెలంగాణకు అంకితమిచ్చి,తెలంగాణ భాషను దశదిశ ల వ్యాపింపచేసి, తెలంగాణ భాషకు పట్టాభిషేకం కల్పించిన మహానీయుడు కాళోజి నారాయణరావు గారని,చివరికి మరణాంతరం తన శరీరాన్ని మెడికల్ యూనివర్సిటీ కి ప్రధానం చేసిన అమరుడని కొనియాడారు.ప్రజా కవి కాళోజి నారాయణరావు జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని తెలుగు పండితులతాడూరీ గంగాధర్ తెలియజేశారు.కాళోజి నారాయణరావు కవితల గూర్చి విద్యార్థులు చాలా చక్కగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విజయ్, రాజనర్సయ్య,రాజేందర్ ట్వింకిల్,గంగా మోహన్, సమిత,శ్యామల,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూస్ పంపిణీ చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్



ఇందల్వాయి, బతుకమ్మ :ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి ప్రాథమికోన్నత పాఠశాలలో సర్పంచ్ లోకని గంగామని గంగారం, ఉప సర్పంచ్ మోత్కూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు షూస్ ను విద్యార్థులకు అందజేయడం జరిగిందని ఇందల్వాయి గ్రామ సర్పంచ్ లోకని గంగామణి, ఉప సర్పంచ్ మోత్కూరి శ్రీనివాస్ తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పరంగా విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థిని విద్యార్థులకు షూలు పంపిణీ చేయడం జరిగిందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇందల్వాయి సర్పంచ్ లోకని గంగామణి గంగారం. ఉప సర్పంచ్ మోత్కూరి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాగృతి హాస్పిటల్‌లో 8వ వార్షికోత్సవం.. ప్రత్యేక వైద్య సేవలు




బాన్సువాడ బతుకమ్మ : బాన్సువాడ పట్టణంలోని జాగృతి హాస్పిటల్ 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలకు ప్రత్యేక వైద్య సేవలను అందించేందుకు సిద్ధమైంది. వార్షికోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 10న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత ఆర్థోపెడిక్, జనరల్ ఓపీ సేవలు అందించనున్నట్లు ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా డిజిటల్ ఎక్స్‌రే (300 హీూ)ను ప్రత్యేక రాయితీపై రూ. 99కే అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. ఆర్థో ఓపీకి వచ్చే ప్రతి రోగికి 15 రోజుల కాల్షియం టాబ్లెట్లు రూ. 135కే, జనరల్ ఓపీకి వచ్చే వారికి మల్టీవిటమిన్ సిరప్ రూ. 340కే అందజేయనున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో ఎంఎస్ ఆర్థో సర్జన్, జనరల్ ఫిజిషియన్ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు వెల్లడించారు. అత్యవసర పరిస్థితుల్లో 24 గంటల వైద్య సేవలు కొనసాగుతాయని తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా అందిస్తున్న ప్రత్యేక వైద్య సేవలు, రాయితీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జాగృతి హాస్పిటల్ నిర్వాహకులు కోరారు.

# ఇందల్వాయి గ్రామంలో జిరాంజీ గ్రామ సభ నిర్వహణ



ఇందల్వాయి, బతుకమ్మ :ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో మంగళవారం సర్పంచ్ లోకల్ గంగమని గంగారం ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతనలో గ్రామసభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి క్లుప్తంగా వివరించడం జరిగింది. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, రైతు పంట పొలాలలో పారం పండ్లు, పండ్ల తోటల పెంపకాలు వివిధ రకాల పనుల కోసం వివరించడం జరిగింది, ఆసక్తి కలిగిన రైతులు జాబ్ కార్డ్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ పట్టా పాస్బుక్ జిరాక్స్ సంబంధిత అధికారులకు అంద జేయాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భరత్, హౌసింగ్ ఏఈ,ఫీల్డ్ అసిస్టెంట్ జెగ్గ రాములు,కారబర్ పోచయ్య వార్డ్ మెంబర్లు సంఘం పెద్ద సాయిలు, గ్రామస్తులు,ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

### నిజామాబాద్ డీఈగా

# బాధ్యతలు చెప్పట్టిన మూక్తార్



ఇందూర్, బతుకమ్మ :నిజామాబాద్ డీఈ గా మూక్తా ర్ బాధ్యతలు చెప్పట్టారు. డిఇ బోధన్ గా పనిచేస్తున్న ముక్తార్ ఢి ఈ నిజామాబాద్ ఇటీవల బదిలీ అయి నా విషయం తెలిసిం దే. ముక్తార్ డి ఈ ఆపరేషన్ నిజామాబాద్ గా బుధవారం బాధ్యతలు స్వీకరించడం జరిగింది. పవర్ హౌస్ కాంపౌండ్ లో డీఈ గా బాధ్యత లు చేపట్టిన ముక్తార్ ను వివిధ ట్రేడ్ యూనియన్ల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## అంబంలో శ్రీ ఆంజనేయ గోశాల ప్రారంభం...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండలంలోని అంబం(ఆర్) గ్రామంలో అఖిల భారతీయ కళా విభాగ్ కన్వీనర్, గ్రామ ప్రజల సహకారంతో నిర్మించిన శ్రీ ఆంజనేయ గోశాలను బుధవారం అప్పల ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంబం గ్రామ సర్పంచ్ కుర్లెపు గంగాధర్, ఉప సర్పంచ్ రేపల్లి సాయి ప్రసాద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.